

2లో

## సీఎం సమక్షంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

అక్టోబర్ : 10 గురువారం సంపుటి : 28 సంచిక : 242


# పీఏ లా మజాకా.... వారెంత చెబితే అంతే..!



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 09): నియోజకవర్గంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు కొందరు. గతంలో నాయకుడు అనే వారు ఉండేవారు. కానీ ప్రస్తుతం వారి పీఏలే అధికారం చెలాయిస్తున్నారు. వారు ఎంత చెబితే అంత అన్న రీతిలో స్థానిక ఉద్యోగులు సైతం.. జి హుజూర్ అంటున్నారు.ఎక్కడైనా అధికారులు ఉన్నత స్థాయి అధికారులకు విలువ ఇవ్వాలి కానీ ఇక్కడ మాత్రం పిఏలకు సైతం విలువ యిస్తూ వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ వారెంత చెబితే అంతే అన్న రీతిలో బాధ్యతలను భయంతో నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ఒక నాయకుని పీఏలు తామే శాసనసభ్యులు వలె ప్రవర్తిస్తూ తమ హవా కొనసాగిస్తున్నారని వార్తలు వినపడుతున్నాయి. నియోజకవర్గం లోని ఏ ఒక్కరికి బదిలీలు కావాలన్నా పోస్టులు ఇతర ప్రాంతాల నుండి వారు అనుకున్న రీతిలో కొనసాగాలన్న సాధ్యమే. అది కూడా కేవలం వారి ఇరువురి అనుమతి పొందితేనే. ఈ విషయం నియోజక వర్గం లోని ప్రతి ఒక్కరికి తేటతెల్లమే. గడిచిన నాలుగు నెలల కాలంలో ఆ ఇరువురి పిఏలు చేపట్టిన కార్యక్రమాలు నభూతో నా భవిష్యత్తు. ప్రతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరి బదిలీలకు రేటు కట్టి మరి పబ్బం గడపకున్నారని వార్తలు నియోజకవర్గంలో వినిపిస్తున్నాయి.సంబంధిత నాయకుడికి సంబంధం లేకుండానే ఈ కార్యక్రమాలు జరిగి ఉంటాయా అనే వార్తలు నియోజకవర్గ కేంద్రంలో వినిపిస్తున్నాయి. మొత్తం మీద అధికారం చేపట్టిన నాయకుడు ఒకవైపు ఉంటే అధికారం ఉన్నా లేకున్నా నేనే నాయకుడిని అన్న రీతిలో క్రింది స్థాయి వర్గాలు తమ హవా చాటుకుంటున్నాయి. బదిలీలు కావాలన్నా పోస్టులు ఒక ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు 2లో

# కాంట్రాక్టు కార్మికుల పై కన్నెర్ర

## 20 మంది తొలగింపు



- తిరిగి తీసుకోవాలంటూ కమీషనర్ కు వినతి

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 09): మార్కాపురం మున్సిపాలిటీ లో 20 మంది కాంట్రాక్ట్ ఇంజనీరింగ్ కార్మికులను మున్సిపల్ అధికారులు తొలగించారు.గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులను తొలగించడంతో బుధవారం ఇంజనీరింగ్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. మున్సిపల్ అధికారులు 2లో

## అందనంత దూరంలో

# మార్కాపురం జిల్లా..!




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 09) : మార్కాపురం కేంద్రంగా నూతన జిల్లా ఏర్పాటు కనుచూపు మేరలో లేనట్లే అని స్పష్టం అవుతుంది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు బుధవారం మీడియాతో మాట్లాడుతూ 30 జిల్లాలపై వస్తున్న కథనాలు సత్యదూరం అని ప్రకటించారు. అంతేకాదు మార్కాపురం, మదనపల్లి జిల్లాలు ఇస్తామని చెప్పామే కానీ, ఇప్పట్లో అవి సాధ్యం కాదంటూ బాంబు పేల్చారు.

బహుశా 2029 ఎన్నికలకు ముందు మార్కాపురం జిల్లా ప్రకటించే అవకాశం ఉండవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అప్పటి వరకు జిల్లా ఏర్పాటు గురించి ఎటువంటి ప్రకటన కానీ,ఆలోచన కానీ ఉండదని స్పష్టం అవుతుంది. కాగా గత ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఇస్తామని ఎన్నికలకు వెళ్లిన టిడిపి, ఇప్పుడు దాన్ని కాస్తా జాప్యం చేస్తుండడం పార్టీ వర్గాల్లో కూడా కాస్త ఆందోళన కలిగిస్తుందని అర్థం చేసుకోవచ్చు.ఇక ప్రతిపక్షాలు అయితే ఈ అంశాన్ని రాజకీయంగా టార్గెట్ చేసే అవకాశం కనిపిస్తుంది.

## సీఎం సమక్షంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,అమరావతి (అక్టోబర్ 09): : ఉండవల్లి లోని సీఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి  మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పుట్టిన రోజు కావటంతో సి యం చంద్రబాబు  స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. వారితో పాటు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి, కొల్లు రవీంద్ర, పొంగూరు నారాయణ, అనగాని సత్య ప్రసాద్, టీడీపీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పీఏ లా మజాకా....వారెంత చెబితే అంతే..!

**మొదటి పేజి తరువాయి**

వెళ్లాలన్న వారిరువురి  అనుమతితోనే నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో ఆ నాయకుడు పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పిఏలు చేపడుతున్న కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అబాసు పాలయ్యే రీతిలో ఉంది. ఇప్పటికైనా స్థానిక నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తలు పాటించుకుంటే జరగనున్న పంచాయతీ ఎన్నికలలో ఆ పార్టీకి ఆ నాయకుడికి  ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. జాగ్రత్త పడతారా లేక మేమింతే అన్న రీతుల ప్రవర్తిస్తారా లేచి చూడాలి.

## కాంట్రాక్టు కార్మికుల పై కన్నెర్ర  20 మంది తొలగింపు

**మొదటి పేజి తరువాయి**

తమను ఎటువంటి కారణాలు లేకుండా తొలగించారని, తిరిగి తమను విధుల్లోకి తీసుకోవాలి అని మున్సిపల్ కమిషనర్ నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మార్కాపురం లో అధికారం మారినప్పుడల్లా ఇలా చిరు ఉద్యోగులపై కన్నెర్ర చేయడం సాధారణమైంది.

## పొదిలికి వచ్చిన గూడ్స్ రైలు



అగ్ని న్యూస్,పొదిలి(అక్టోబర్ 09) : నడికుడి-శ్రీ కాళహస్తి రైల్వే లైన్ దర్శి వరకు పూర్తయిన సందర్భంగా మొదటిసారి గూడ్స్ రైలు బండి బుధవారం పొదిలి కి చేరుకుంది. దర్శి-పొదిలి మధ్యలో నిర్మాణం పనులు జరుగుతుండడంతో.. ఆ పనులకు సంబంధించిన సామాగ్రి గూడ్స్ రైలు తీసుకువచ్చింది. మొదటిసారి గూడ్స్ రైలు వచ్చిన సందర్భంగా చూడటానికి ప్రజలు పెద్దఎత్తున రైలు వద్దకు వెళ్లి సంతోషం వ్యక్తం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# తహాశీల్దార్ దాసు మృతి



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 09) : జిల్లా లోని పుల్లలచెరువు తోపాటు యర్రగొండపాలెం ఇంచార్జ్ తహసీల్దార్ గా పనిచేసిన కుక్కముడి దాసు గుండె పోటుతో మరణించారు. ప్రస్తుతం ఆయన అర్ధవీడు తహాశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన పెద్దారవీడు తహాశీల్దార్ గా కూడా పనిచేశారు.ఆయన మృతి పట్ల పలువురు రెవెన్యూ అధికారులు, వీఆర్వో లు సంతాపం వ్యక్తం చేశారు.

# మహిళ ను ఢి కొట్టిన ఆటో - విరిగిన కాలు




అగ్ని న్యూస్, కంభం( అక్టోబర్ 09): స్థానిక కందులాపురం సెంటర్లో బుధవారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది.కందులాపురం సెంటర్ నందు మహిళను ఆటో ఢీకొనగా సదరు మహిళ కాలు విరగడంతో ఆ మహిళను స్థానిక పోలీసుల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉప సర్పంచ్,, వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ తరగతులు



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 09) : మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఉప సర్పంచి, ఒక మహిళ, ఒక పురుష వార్డు మెంబర్లకు రెండు రోజుల నుంచి ఇస్తున్న శిక్షణ తరగతులు బుధవారం తో ముగిశాయి. మండల పరిషత్ ఆఫీసు నందు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు ఓబుల్ రెడ్డి కిషోర్, వార్డు మెంబర్లకు, ఉపసర్పంచ్ లకు శిక్షణా కార్యక్రమంలో మొదటిరోజు పారిశుధ్యం, గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్ల, ఉప సర్పంచుల పాత్ర, పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 83 నుండి 100, జీవోఎంఎస్ నెంబర్ 138  గురించి వివరించారు. 2వ రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, పంచాయతీల పరిధిలో లే అవుట్సు, నియమ నిబంధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల పాత్ర  గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతి పాల్గొని పంచాయతీరాజ్ విషయంలో ఈ ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉందని, నిధులు విడుదల, ఎంజీఎన్ఆర్ఇజిఎస్ వలన మీ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో  పంచాయతీలలో ఏర్పరచడం  రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చివరి రోజైన బుధవారం ఉప సర్పంచుల కు, వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కార్యక్రమంలో కార్యాలయం ఉద్యోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# ఈనెల 11 వ తేదీ వరకు మద్యం దరఖాస్తులకు ఆహ్వానం



## - ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి

అగ్ని న్యూస్, కంభం (అక్టోబర్ 09) : నూతన మద్యం షాపుల దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తుదారులు ఈనెల 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని కంభం సర్కిల్ ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు రోజులపాటు గడువు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసిందని సిఐ కొండారెడ్డి తెలిపారు. 12 వ తేదీన దరఖాస్తులను పరిశీలించి 14 వ తేదీ లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయింపులు జరుగుతాయన్నారు. 16 వ తేదీ నుంచి నూతన మద్యం పాలసీ ప్రారంభమవుతుందని సిఐ కొండారెడ్డి చెప్పారు. దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకునేందుకు మీ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో కానీ ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తుదారులు 2 లక్షలు డిడి తీయవలసి ఉంటుందని సీఐ కొండారెడ్డి తెలిపారు..

# 2027 లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం



## - సీఎం చంద్రబాబు

(అగ్ని ప్రతినిధి, అమరావతి)ఏపీలో నడికుడి - శ్రీకాళహస్తి, కోటిపల్లి-నరసాపురం మధ్య రైల్వే లైన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. " రాష్ట్రంలో రూ. 75 వేల కోట్ల రైల్వే పనులు వేగంగా జరుగుతున్నాయి. 2027లోగా బుల్లెట్ రైలు పనులు ప్రారంభం కావొచ్చు. ఐటీ లిటరసీ,డిజిటల్ హబ్ పెట్టాలని కేంద్రాన్ని కోరాం డేటా సెంటర్ కూడా ఏర్పాటు చేయాలని కోరాం. క్లౌడ్ఉన్న నాలెడ్జ్ ను పూర్తిగా వినియోగించుకుంటాం" అని సీఎం చంద్రబాబు వివరించారు

# నవంబర్ 3 న మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్!




(అగ్ని ప్రతినిధి,అమరావతి)ఏపీలో మెగా డీఎస్సీ-2024 నోటిఫికేషన్ ను నవంబరు 3 న జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' ఫలితాలను నవంబరు 2 న ప్రకటిస్తారు.

# కొలుకుల, గోళ్ళ విడిపి లో పొలం పిలుస్తుంది



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 09): మండలంలోని కొలుకుల, గోళ్ళవిడిపి గ్రామాల లోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, ప్రత్తి, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో యం ఐ ఎ ఓ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న, సన్నకారు, ఎస్సి,ఎస్టీ, రైతులకు 90% రాయితీ పై రైతులకు డ్రిప్ అందించటం జరుగుతుందని, 1 హెక్టర్ కి పూర్తీ ఖరీదు 124000 సబ్సిడీ పోను 12400 రైతులు కట్టాలని తెలిపారు,లు. అలాగే 55 % రాయితీ తో స్ప్రిం క్లర్స్ ఇవ్వటం జరుగుతుందని కావలసిన రైతులు పొలం పాస్ బుక్ , ఆధార్ కార్డు ,1బి ,అడంగల్ ,ఫోటో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు . ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్.మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంట కు అధిక వర్షాలు లాంటి ప్రతికూల వాతావరణ పరిస్తితులు ఏర్పడినప్పుడు సిఫారసు చేసిన మోతాదు తో పాటుగా ,1/3 వంతు మోతాదు అధికంగా నత్రజని, పోటాష్ నిచ్చే ఎరువులను పంటకు అందించాలని ,బెట్ట పరిస్తితులు ఏర్పడినప్పుడు నత్రజని, పోటాష్ నిచ్చే ఎరువులను పిచికారి రూపంలో అందించాలని తెలియజేసారు.ప్రత్తి పంటలో ఆకులు పక్వానికి రాకముందే రాలిపోవటం గమనించటం జరిగిందని ,నివారణకు 2% పొటాసియం నైట్రేట్ ద్రావణాన్ని ప్రత్తి కాయ దశలో ఉన్నప్పుడు నాలుగు నుండి ఐదు రోజులు రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్. మాల్యాద్రి రెడ్డి డ్రిప్ ఇరిగేషన్- ఎంఐఏఓ రామిరెడ్డి, వి ఏ ఏ షేక్ పెద్ద మస్తాన్ వలి, ఎంపీఈఓ పి. పార్వతి బాయ్, మార్కెట్ ప్రతినిధి అంజి బాబు, ఆయా గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## తహసీల్దార్ ను కలిసిన పి టి ఎల్ యు నాయకులు




అగ్ని. న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 09): ఇటీవల యర్రగొండపాలెం కు నూతనంగా వచ్చిన తహశీల్దార్ బాల కిషోర్ ను ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. రైతులు, పేద ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 20 సం. నుండి ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న తమకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని పి టి ఎల్ యు నాయకులు కోరారు.తహసీల్దార్ ను కలిసిన వారిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పి టి ఎల్ యు అధ్యక్షులు గుమ్మా రాజయ్య, ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు నానా. నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు ముండ్ల సురేష్ బాబు,నాయకులు బొండ్ల. మురళి,షేక్ బాజి ఉన్నారు
.

## అన్న క్యాంటీన్ లో ఎమ్మెల్యే ముత్తుముల పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 09): పట్టణం లోని అన్న క్యాంటిన్ లో బుధవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి అన్న క్యాంటిన్ సిబ్బందికి, నాయకులకు తినిపించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## రెండు ఇండ్లలో చోరీ

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 09): మండలంలోని కొండపేట గ్రామంలో డ్రైవర్లుగా పనిచేస్తున్న పాముల చిన్న నరసింహ, పాముల నరసింహ ఇంటిలో బుధవారం ఉదయం చోరీ జరిగింది. దాదాపు 50 వేల రూపాయలనగదు, రెండు జతల బంగారు కమ్మలు, ఒక ఉంగరం చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.

## పచ్చిరొట్ట పైర్లు పంటకు బలం



### - ఏ.డీ.ఏ బాలాజీ నాయక్

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 09): పచ్చిరొట్ట పైర్లు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం, కొండేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామచంద్రాపురం గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో హాజరైన ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ రైతుల యొక్క పొలాలను సందర్శించారు. తదనంతరం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగం ద్వారా భూమిలోని సారం తగ్గి, మట్టి జీవాన్ని కోల్పోతుందని తెలిపారు. మట్టిలోని సారాన్ని పెంచి మట్టికి పునర్జీవం పోసేందుకు సేంద్రియ ఎరువులు ఎంతగానో తోడ్పడతాయని, ఈ సేంద్రియ ఎరువుల్లో పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగలు, జనుములు, పిల్లిపేసరలు కూడా ఒక భాగం అని తెలిపారు. పొలంలో పంట సాగుచెయ్యని సమయంలో పచ్చిరొట్ట ఎరువులను సాగుచెయ్యాలని పచ్చిరొట్ట మొక్కలు తక్కువ కాల వ్యవధిలోనే ఎదిగి మొక్కలకు అవసరమైన పోషకాలను అందించగలవని వివరించారు.కొండేపల్లి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ పెరుగుతున్న జీవన విధానాలకు అనుగుణంగా, ఆహార భద్రతతో పాటు పోషకాల పరంగానూ, ఎంతో ప్రాధాన్యం ఉన్న చిరుధాన్యాల సాగును రైతులు చేపట్టాలని వివరించారు. హెచ్.ఓ రమేష్ ఉద్యానవన శాఖ ద్వారా చేపడుతున్న పండ్ల తోటలపై అందిస్తున్న రాయితీ వివరాలను రైతులకు తెలిపారు. పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రస్తుతం పశువులకు వేస్తున్న టీకాల గురించి గౌరి శంకర్,వెటర్నరీ వైద్యులు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం, కొండేపల్లి ఆర్.యస్.కె సిబ్బంది ఖైరున్ భీ, హైమవతి, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# 14 నుండి రైతులకు రాయితీ పై పప్పు శనగలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 09): మండలం లోని కొమ్మునూరు, పొదలకొండపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో 25% రాయితీ మీద పప్పు శనగలు అక్టోబర్ 14 నుండి రిజిస్ట్రేషన్ చేస్తారని తెలిపారు. కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెజి-11 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 9400 సబ్సిడీ రూ. 2350 రైతు కట్టవలసిన మొత్తం రూ. 7050,కే ఏ కే-2 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 12100, సబ్సిడీ రూ. 3025, రైతు కట్టవలసిన మొత్తం రూ. 9075 అని తెలిపారు.సూక్ష్మ నీటి యాజమాన్య శాఖాధికారి మోహన్ కృష్ణ మాట్లాడుతూ బిందు, తుంపర సేద్యం నీటి ఎద్దడి ఉన్నప్పుడు బాగా ఉపయోగ పడుతుందని, ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా 90% రాయితీ మీద బిందు సేద్యం పరికరాలు ఇస్తున్నామని తెలిపారు.గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, పత్తి, పొగాకు, పసుపు మొదలైన పంటలు క్షేత్రస్థాయిలో పరిశీలన గావించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు, వాటి నివారణ చర్యలు రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, పట్టు పరిశ్రమ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు యూనస్,రఘు రైతులు పాల్గొన్నారు.



# ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా కన్ను మూత

ముంబై: ముంబై లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా కన్ను మూశారు. 1937 డిసెంబర్ 28 న ముంబైలో రతన్ టాటా జన్మించారు. భారతీయ పారిశ్రామిక వేత్తలలో ఆయన రారాజు గా వెలుగొందారు. అనేక పరిశ్రమలు స్థాపించి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన గొప్ప పారిశ్రామిక వేత్త గా గుర్తింపు పొందారు.

# జోరుగా హుషారుగా బీజేపీ సభ్యత్వం



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 09): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా యువ మోర్చా కార్యదర్శి కొప్పరపు రామనాథ్ ఆధ్వర్యంలో మార్కాపురం పాత బస్టాండ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు.

# ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో సంబరాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(అక్టోబర్ 09): హర్యానాలో భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ ఘన విజయం సాధించిన సందర్భంగా బుధవారం గిద్దలూరు పట్టణ అధ్యక్షుని ఆధ్వర్యంలో రాచర్ల గేట్ సెంటర్లో ఘనంగా వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు బీజేపీ నాయకులు డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐసీడీఎస్, పీఎం పోషణ సహా.. అన్ని పథకాల ద్వారా రూ. 17,082 కోట్ల వ్యయంతో ఫోర్టిఫైడ్ రైస్‌ను సరఫరా చేసేందుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. అలాగే, గుజరాత్‌లో నేషనల్ మారిటైం హెరిటేజ్ కాంప్లెక్స్ ఏర్పాటు, పాకిస్తాన్ సరిహద్దు వెంబడి ఉన్న గ్రామాలకు కనెక్టివిటీ కోసం కొత్త రోడ్లను నిర్మించాలని కేబినెట్ నిర్ణయించింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వ్యవసాయ, ఉద్యాన పంటల రైతులకు శిక్షణ




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 09): మండలంలోని వై. చేల్లోపల్లి, చిలకచర్ల గూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ, జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే వివై , ఆర్.ఏ.ఎఫ్.ఏ.ఏ. ఆర్ .పథకం 2024-2025 క్రింద రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులకు వ్యవసాయ, ఉద్యాన పంటలలో బుధవారము రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్, వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యతను గురించి వివరించారు. డి.ఆర్. సి వ్యవసాయ అధికారి వి.వి శేషమ్మ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారం పై అవగాహన కలిగించుకొని వ్యవసాయము చేయడము ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవలసినదిగా తెలియజేశారు. కంది.మిరప. పొగాకు పంటలలో చేపట్ట వలసిన మేలైన యజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. సి ఎల్ ఎల్ ఎఫ్, ఎన్.పి. ఎస్. ఎస్.యాప్ ను గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ కరదీపికను రైతులకు పంపించేశారు.ఈ కార్యక్రమంలో వి. ఎస్. ఏ. సాధక బాబు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రెచ్చిపోతున్న దొంగలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 09): నియోజకవర్గంలో గత నెల రోజుల నుండి వరుస దొంగతనాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.దొంగల ముఠా గిద్దలూరు నియోజక వర్గంలో స్థిరపడింది అనడానికి ఆధారాలు ఈ దొంగతనాలే అని ప్రజలు అనుకుంటున్నారు. నియోజకవర్గం లోని అర్ధవీడు, కొమరోలు, రాచర్ల బేస్తవారిపేట, కంబం, గిద్దలూరు వండలాలు ఉన్నాయి.దొంగలు పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతూ ఒక మండలం పోతే ఇంకో మండలం లో చోరీ కి పాల్పడుతున్నారు. గత నెల రోజుల నుండి మండలంలో రోజుకు ఒకటి చొప్పున దొంగతనాలు జరుగుతున్నాయి.క్లూస్ టీము ఎన్నిసార్లు వచ్చినా ఒక దొంగను కూడా పట్టుకోలేదనీ, నియోజకవర్గ ప్రజలు వాపోతున్నారు.ఈ దొంగలు ముఖ్యంగా గుడులు టార్గెట్ చేశారు. ప్రతి మండలంలో ఏదో ఒక దొంగతనము జరుగుతూనే ఉంది.కానీ కొంతమంది పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ చేస్తున్నారు మరి కొంతమంది స్టేషన్ కు వెళ్తే కేసులు కోర్టులు ఎందుకు అని సర్దుకుంటున్నారు. దసరా పండగ కి ఊరికి వెళ్లాలన్న ఈ దొంగల దెబ్బతో ఇంటికి తాళం వేయాలంటే గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు భయపడుతున్నారు.ఏది ఏమైనా ఈ వరుస దొంగతనాలు, పోలీసులకు చాలెంజ్ గా మారాయి.





# మద్యం షాపుల దుకాణాల దరఖాస్తుల గడువు పెంపు

**- ఎక్సైజ్ సీఐ జయరావు**

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 09): నూతన మద్యం షాపుల దుకాణాల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అక్టోబర్ 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చని సర్కిల్ ఎక్సైజ్ సీఐ జయరావు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మరో 2 రోజులపాటు గడువు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసిందని సిఐ తెలిపారు. 12వ తేదీన దరఖాస్తులను పరిశీలించి 14వ తేదీ లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు కేటాయింపులు జరుగుతాయన్నారు. 16వ తేదీ నుంచి నూతన మద్యం పాలసీ ప్రారంభమవుతుందని, దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకునేందుకు మీ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో కానీ, ఆన్లైన్లో కానీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు దారుడు 2 లక్షలు డిడి తీయవలసి ఉంటుందని సీఐ జయరావు తెలిపారు.

# కే జి బి వి లో వంట మనిషి పోస్టుల భర్తీ కి సన్నాహాలు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 09): మండలంలోని కే జీ బీ వీ పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులు అయిన సహాయ వంటమనిషి (2) పోస్టులు అవుట్ సోర్సింగ్ విధానంలో పూర్తి చేయనున్నట్లు యం ఇ ఓ లు తెలిపారు. 18 నుండి 42 సంవత్సరాల వయసు కలిగి, స్థానికంగా నివాసం ఉంటున్న వారు అర్హులని, దరఖాస్తు చేయటానికి ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు వుంటుందని , తర్వాత వచ్చిన అప్లికేషన్లు పరిగణించడం జరగదని తెలిపారు. దరఖాస్తు చేయదలచిన వారు సంబంధిత డాక్యుమెంట్స్ తో పాటు ప్రొఫార్మా , పూర్తి చేసి మండల విద్యా శాఖా కార్యాలయం నందు ఇవ్వవలసి వుంటుందనీ , ఏదైనా సమాచారం కావలసినవారు యం ఇ ఓ కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలని తెలిపారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
10 గురువారం , అక్టోబర్ 2024




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)